


గీతాసారము
శాంతికి మార్గము

పూజ్యులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి దివ్య సందేశము

మిత్రమా! ఎందుకు బాధపడుతున్నావు! అయిందేదో అయింది - పోయిందేదో పోయింది.

ఈ లోకానికి వచ్చేటప్పుడు - వట్టిచేతులతో వచ్చావు! పోయేటప్పుడు - లగేజితో పోవాలనుకుంటున్నావు!

అందుకే నీకీ ఆరాటం, అశాంతి. నీవేమి పోగొట్టుకున్నావని విచారిస్తునావు!



నీవేమి తెచ్చావని - నీవు పోగొట్టుకుంటావు? నీవేమి సృష్టించావని - నీకు నష్టం వచ్చింది?

నీవు ఏదైతే ఇచ్చావో - ఇక్కడిదే ఇచ్చావు.

ఈనాడు నీవు నీ సొంతం అనుకున్నదంతా నిన్న ఇంకొకరి సొంతం కాదా?

రేపు మరొకరి సొంతం కాగలదు.

కావున జరిగేదేదో జరుగక మానదు - అనవసరంగా ఆందోళన పడకు.

ఆందోళన అనారోగ్యానికి మూలం. ప్రయత్నలోపం లేకుండా ప్రయత్నించు.

ఫలితం ఏదైనా దైవ ప్రసాదంగా స్వీకరించు.

కారు లేదని చింతించవద్దు - కాలు వున్నందుకు సంతోషించు.

కోట్లు లేవని చింతించవద్దు - కూటికి వుందిగా! సంతోషించు.

కాలిలో ముల్లుగుచ్చుకున్నదని చింతించవద్దు - కంటిలో గుచ్చుకోలేదని సంతోషించు.

కాలం విలువైనది - రేపు అను దానికి రూపులేదు. మంచిపనులు వాయిదా వేయకు.



అసూయను రూపుమాపు - అహంకారాన్ని అణగద్రొక్కు

హింసను విడనాడు - అహింసను పాటించు.

కోపాన్ని దరిచేర్చకు - ఆవేశంతో ఆలోచించకు.

ఉపకారం చేయలేకపోయినా - అపకారం తలపెట్టకు.

మతిని శుద్ధం చేసేది మతం - మానవత్వం లేని మతం మతంకాదు.

దేవుని పూజించు - ప్రాణికోట్లకు సహకరించు, తద్వారా భగవదాశీర్వాదంతో

శాంతి నీ వెంట, ఇంట, చెంత వుండగలదు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఫోన్ : 89197 10757